ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16
బుధవారం 27 జూన్ 2018

# 'సీమెన్స్' శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

» ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మీనారాయణ



డాక్టర్ లక్ష్మీనారాయణకు స్వాగతం పలుకుతున్న ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు

**జేఎన్టీయూకే, జూన్ 26:** కాకినాడ జేఎన్టీయూలో ఏపీ ప్రభుత్వం- సీమెన్స్ సహకారంతో నెలకొల్పిన శిక్షణా కేంద్రంలోని శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. వర్సిటీలోని సీమెన్స్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ని లక్ష్మీనారాయణ మంగళవారం సందర్శించారు. జేఎన్టీయూకే ఇన్‌చార్జి ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో నెలకొల్పిన ప్రయోగశాలలు అత్యంత అధునాతనమైనవని అన్నారు. పరిశోధనలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడంలో జేఎన్టీయూకే ఎప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుబ్బారావు, డాక్టర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.